పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- ఇంటర్ పరీక్షకు 26 కేంద్రాలు, 12,620 మంది విద్యార్థులు
- పదో తరగతికి 54 సెంటర్లు, 9,455 మంది పిల్లలు
- వరంగల్ కలెక్టర్ పీ ప్రావీణ్య

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

ఖిలావరంగల్, ఫిబ్రవరి 12 : పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా పటిష్ట చర్యలు చేపట్టాలని వరంగల్ కలెక్టర్ పీ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం ఇంటర్, టెన్త్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంటర్ పరీక్షలకు 26 కేంద్రాల్లో 12,620 మంది విద్యార్థులు హాజరవుతారని చెప్పారు. అలాగే, పదో తరగతిలో 54 సెంటర్లలో 9455 మంది విద్యార్థులు పరీక్ష రాస్తారని వెల్లడించారు. దూ ర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేలా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్, ప్రతి పరీక్షా కేంద్రంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. తాగునీటి వసతి, పరిశుభ్రత నిర్వహణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రశ్నా పత్రాలను పోలీసు బందోబస్తు ద్వారా పరీక్ష సెంటర్లు, పరీక్ష ముగిసిన తర్వాత పోస్టల్ శాఖకు జవాబు పత్రాలను సీల్ చేసి పకడ్బందీగా ఏర్పాట్లతో తరలించాలని సూచించారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్లు విధులు నిర్వర్తించాలని, జిల్లాలోని ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఉండేలా ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో డీఐవో కాక మాధవరావు, డీఈవో వాసంతి పాల్గొన్నారు.

హరితహారం లక్ష్యాలు పూర్తి చేయాలి

హరితహారంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో హరితహారం అమలుపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్షించారు. 2023లో లక్ష్యం మేరకు 25.95 లక్షలు మొక్కలు నాటామన్నారు. 2024లో నిర్దేశించిన 25.85 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, 2025కు ప్రణాళికలు రూపొందించాలన్నారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డీఎఫ్‌వో అర్పన, డీపీవో కల్పన పాల్గొన్నారు.

కేంద్ర అధికారులతో సమావేశం

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ ట్రైనింగ్ కోసం వచ్చిన కేంద్ర ప్రభుత్వ సెక్షన్ ఆఫీసర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 6 నుంచి 13 వరకు రెండు బృందాలు రాయపర్తి, పర్వతగిరి, దుగ్గొండి, గీసుగొండ మండలాల్లో పర్యటించి ఉపాధి హామీ, పీఎం పోషణ అభియాన్, రైతు బంధు, హరితహారం తదితర పథకాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించాయి. ఈ మేరకు అభివృద్ధి పథకాల తీరుతెన్నులను కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్, డీఆర్డీవో సంపత్‌రావు, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ వరంగల్ యూనిట్ మేనేజర్ కుమారస్వామి పాల్గొన్నారు.

మేడారం బస్టాండ్ ఏర్పాట్లు ప్రారంభం

వరంగల్‌చౌరస్తా, ఫిబ్రవరి 12: మేడారం జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు ప్రత్యేక తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు చేస్తున్నారు. పాలపిట్ట పార్కు ఆవరణ నుంచి బస్సులు వెళ్లేందుకు తాత్కాలిక మెటల్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. నేటి నుంచి నాలుగు రోజులపాటు చలువ పందిళ్ల నిర్మాణం, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, ప్రత్యేక కౌంటర్ తదితర పనులు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 16 లేదా 17వ తేదీ నుంచి వరంగల్ కేంద్రంగా భక్తులను మేడారం తరలించడానికి ప్రత్యేక బస్టాండ్‌ను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. సుమారు 450 బస్సులను వినియోగించనున్నట్లు తెలియజేస్తున్నారు.

నగరంలో ఆర్టీసీ బస్సు రూట్లలో మార్పు

మేడారం జాతర సందర్భంగా వరంగల్ మహానగరంలో ఆర్టీసీ బస్ రూట్లలో మార్పులు చేశారు. హంటర్‌రోడ్డు మీదుగా కాజీపేట-వరంగల్ ప్రయాణించే 3వ నంబర్ బస్సులను వరంగల్ అండర్‌బ్రిడ్జి వరకు మాత్రమే అనుమతిస్తున్నారు. హనుమకొండ-ఎంజీఎం సెంటర్ల మీదుగా ప్రయాణించే 1, 11 నంబర్ బస్సులు కాశీబుగ్గ, వెంకటరమణ జంక్షన్ల మీదుగా వరంగల్ బస్టాండ్‌కు చేరుకుంటాయని, ఖమ్మం రోడ్డు మీదుగా ప్రయాణించే అన్ని ఆర్టీసీ బస్సులు చింతల్ ఆర్వోబీ మీదుగా ప్రయాణిస్తాయని ఆర్టీసీ అధికారులు, వరంగల్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

PUBLIC NOTICE

ఇందుమూలముగా నా క్లయింటు M/s Shriram Finance Limited, ఘణపూర్ (స్టే.) బ్రాంచి వారు ఇచ్చిన బోగోట్టా ప్రకారము యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తిని రిజిష్టరు తనఖా చేయించుకొని శ్రీ/శ్రీమతి ఉప్పల భాగ్యలక్ష్మి, భర్త: జనార్ధనాచారి Age: 53, H.No. 1505, Gopalpur Village, Elkathurthy Mandal, Hanumakonda District గారికి ఋణము యిచ్చుటకు నిర్ణయించుకొన్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్రయములు, తనఖాలు, అగ్రిమెంటు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న ఎడల నేటి నుండి (5) ఐదు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

SCHEDULE OF THE PROPERTY

All that the House with open place an extent of 299.12 Sq.yds (or) 250.42 Sq.mts, Tiles Roof Plinth area 539.5 Sq.fts, bearing H.No. 4-145 (House Assessment No. 753), Situated at Gopalpur (Revenue Village), Elkathurthy Mandal, Hanumakonda District, within the Minor Gram Panchayath Gopalpur Limits, under the jurisdiction of Sub-District Bheemadevarapally (2001) and Registration District Warangal bounded by North: C.C. Road, South: House of Peddoju Sudarshanam, East: C.C. Road, West: House of Rancharla Kumaraswamy.

Sd/- **Y. CHANDRA RUSHI** B.Sc., LL.B
ADVOCATE & NOTARY
Opp. Court Lane, Jangaon Dist. T.S.

18 నుంచి మేడారం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 12: మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా హనుమకొండ బస్‌స్టేషన్ సమీపంలోని హయగ్రీవాచారి గ్రౌండ్స్‌లో మేడారం జాతరకు ప్రత్యేక క్యాంపు ఏర్పాటుకు భూమి పూజ చేశారు. క్యాంపులో నాలుగు క్యూలైన్లతో ప్రత్యేక కౌంటర్లు, తాగు నీరు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు తెలిపారు. ఈ నెల 18 నుంచి ఈ క్యాంపు అందుబాటులోకి వస్తుందన్నారు. క్యూ రెయిలింగ్ డిజైన్‌ను ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ భాస్కర్ పర్యవేక్షించారు. పెద్దలకు రూ.250, పిల్లలకు రూ.140 చార్జి ఉంటుందని, మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు చెప్పారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT HANAMKONDA

I.A. No 108 of 2024 in (Old I.A.No. 9 of 2019)
O.S. No 36 of 2023 in (Old O.S.No. 601 of 2015)

Between :
Katta Buchireddy ...Petitioner/Defendant No.3
And
Kandula Upender ...Respondent/Plaintiff
And
V. Rajamma and another ..Respondent/Defendants
To
R2) Phulyala Laxmi @ Lachama, W/o Chennareddy, Age: About 70 yrs, Occ: Housewife R/o Taralapalli Village Hanamkonda.
R5) Chinna Hymavathi W/o Late Ashok Reddy, Age: about 40 yrs, Occ: Housewife R/o Gatla Kanaparthy Village, Shyampet Mandal, Warangal District.
R7) Dadeboina Venkataiah S/o Raya Komuraiah, Age: 72 yrs, Occ: Retd. Employee, R/o Rampet, H/o Kadipikonda, Kazipet, Warangal.

NOTICE

Please take notice that above named Petitioner/defendant No.3 has filed above petition under order I rule 10 (6) of CPC to transpose himself has plaintiff No.2 in above suit, which is pending before the Hon'ble Court. The above petition is posted to 29-02-2024 for your appearance. Therefore, it is hereby informed that, you are hereby required to appear in person or through an advocate by duly giving necessary instructions to file counter if any, before the above said court on 29-02-2024 at 10.30 AM. otherwise the matter will be decided as per law.

//BY THE ORDER OF THE COURT//
Sd/- **CH. CHIDAMBERNATH**
Sri Shivananda Lahari, H.No. 11-23-2175, Ganesh Nagar, Techers Colony, Desaipet Road, Warangal.

'ఆర్పీల కృషి అభినందనీయం'

హనుమకొండ సిటీ, ఫిబ్రవరి 12 : పాఠశాల విద్యా కార్యక్రమాల విజయవంతానికి సీఆర్పీలు, సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల కృషి అభినందనీయమని హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ హై అన్నారు. టీసీఆర్పీఏ డైరీని సోమవారం డీఈవో ఆవిష్కరించారు. టీసీఆర్పీఏ జిల్లా అధ్యక్షుడు గోవిందు నరేశ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి, సీఎంవో రాధ, ఏఎస్‌వో విజయ్ కుమార్, టీసీఆర్పీఏ రాష్ట్ర ముఖ్య సలహాదారు, సీఆర్పీ మొగిలిచర్ల శ్రీనివాస్, డీఎల్ఎంటీ రఘు, శ్రీకాంత్, సీవో క్రాంతికుమార్, టెక్నికల్ పర్సన్ రాజు, సీఆర్పీ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎక్సైజ్ సీఐల బదిలీ

సుబేదారి : హనుమకొండ జిల్లాలో పలువురు ఎక్సైజ్ సీఐలను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఖిలావరంగల్ స్టేషన్ సీఐ బీ చంద్రమోహన్ ఖమ్మంకు బదిలీ కాగా, ఖమ్మం నుంచి కే రాజు ఇక్కడికి బదిలీ అయ్యారు. జగిత్యాలలో పని చేస్తున్న ఎస్ ప్రకాశ్ రెడ్డిని వరంగల్ అర్బన్ స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. హనుమకొండ స్టేషన్ నుంచి ఎల్ రామకృష్ణ యమంచకు బదిలీ కాగా, ఇక్కడికి హుజూరాబాద్ నుంచి జీ దుర్గాభవాని బదిలీ అయ్యారు. టాస్క్‌ఫోర్స్ విభాగంలో పనిచేస్తున్న సీహెచ్ నీరజ మహబూబాబాద్‌కు, సుల్తానాబాద్ నుంచి సీహెచ్ శామ్యూల్ ఆనందరావు ఇక్కడికి బదిలీ అయ్యారు. హనుమకొండ ఐఎంఎల్ డిపోలో పనిచేస్తున్న బీ కరుణశ్రీ ఖమ్మంకు బదిలీ కాగా, ఇక్కడికి కరీంనగర్ నుంచి ఎం తిరుమలత ట్రాన్స్‌ఫర్ అయ్యారు. జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో పనిచేస్తున్న టీ శ్రీనివాసులు హుజూరాబాద్‌కు బదిలీ కాగా, ఇదే స్థానానికి కొత్తగూడెం నుంచి చెన్న నాగేశ్వర్‌రావు బదిలీ అయ్యారు. జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో పనిచేస్తున్న మాధవీలత జమ్మికుంటకు బదిలీ కాగా, ఇక్కడికి అశ్వారావుపేట నుంచి కే నాగయ్య వచ్చారు.

ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 12 : ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజల నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్ రాధికా గుప్తా ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ సమస్యలపై మొత్తం 89 వినతులు అందాయి. డీఆర్వో వైవీ గణేశ్, డీఆర్డీవో శ్రీనివాస్‌కుమార్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఈవీఎంల తనిఖీ

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో భద్రపరిచిన ఈవీఎంల మొదటి దశ తనిఖీ ప్రక్రియ కొనసాగుతున్నది. కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ మహేందర్ జీ, హనుమకొండ ఆర్డీవో రమేశ్ పరిశీలించారు. తహసీల్దార్లు ఇస్లావత్ బావ్‌సింగ్, గుండాల నాగరాజు, జ్యోతి వరలక్ష్మీదేవి, కలెక్టరేట్ ఏవో సత్యనారాయణ పాల్గొన్నారు.

పట్టుపరిశ్రమ రంగంలో రైతులు రాణించాలి

నయీంనగర్ : పట్టు పరిశ్రమ రంగంలో రైతులు గణనీయమైన ప్రగతిని సాధించాలని కలెక్టర్ అన్నారు. హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో పట్టు రైతులు, రీలర్లు, వీవర్ల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పట్టు పరిశ్రమ రంగంలో సాంకేతికతను వినియోగించుకుంటూ రైతులు అభివృద్ధి చెందాలన్నారు. పట్టు పరిశ్రమ శాఖ జేడీ లత మాట్లాడుతూ.. రాష్ట్ర పట్టు పరిశ్రమకు దేశంలో మంచి పేరు ఉందన్నారు. కార్యక్రమంలో మైసూర్‌లోని సీఎస్ఆర్టీఐ డైరెక్టర్ డాక్టర్ గాంధీదాస్, వరంగల్ జేడీఎస్ అనసూయ, డాక్టర్ వినోద్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

వరంగల్ జిల్లా గ్రీవెన్స్‌కు 53 దరఖాస్తులు

ఖిలావరంగల్, ఫిబ్రవరి 12: వరంగల్ కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు 53 దరఖాస్తులు వచ్చాయి. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న బాధితులకు నష్టపరిహారం ఇవ్వాలని కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. నెలలో డబ్బులు ఇస్తామని చెప్పడంతో భూమికి సంబంధించిన పత్రాలు ఇచ్చామని, ఇప్పటి వరకు డబ్బులు చెల్లించకుండా రోడ్డు నిర్మిస్తున్నారని తూర్పుకోటకు చెందిన బాధితులు బీ సతీశ్, మధు, వెంకటేశ్వర్లు, కృష్ణ, సుధాకర్, శ్రీనివాస్, శంకర్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. రాయపర్తి మండలం కొత్తూరుకు చెందిన కందికట్ల దూర్జయ్య దివ్యాంగుల పింఛన్ ఇవ్వాలని, నెక్కొండ మండలం నాగారం గ్రామానికి చెందిన వేరెళ్లి రాములు ఆసరా పింఛన్ ఇవ్వాలని కోరుతూ కలెక్టర్‌కు దరఖాస్తు అందజేశారు. భూమికి హద్దులు ఏర్పాటు చేయించాలని కోరుతూ పర్వతగిరి మండలానికి చెందిన నరేశ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. వరంగల్ కొత్తవాడలో అనుమతులు లేకుండా ఐదు అంతస్తుల భవనం నిర్మిస్తున్నారని, గ్రేటర్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని సోమరాతి చంద్రకళ, కృష్ణ ఫిర్యాదు చేశారు. అలాగే, గుంటూరుపల్లిలో ఆరు నెలల క్రితం వేసిన రోడ్డుకు పగుళ్లు ఏర్పడి గుంతలు ఏర్పడ్డాయని కొనకంచి కోటేశ్వర్‌రావు ఫిర్యాదు అందించాడు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీవెన్స్‌కు వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఐనవోలు, ఫిబ్రవరి 12: చికిత్స పొందుతూ యువకుడు మృతిచెందాడు. స్థానికుల కథనం ప్రకారం.. సంగెం మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన దౌతుబాజి అజయ్(22) తన అమ్మమ్మ ఊరు అయిన వెంకటాపురంలో కొన్నేళ్ల నుంచి ఉంటున్నాడు. వారం రోజుల క్రితం అతడు పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు హనుమకొండలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా చికిత్సపొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతి గల కారణాలు తెలియాల్సి ఉంది.

వృద్ధురాలి అదృశ్యం

సాజ్జి(ఫైల్)

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 12: ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతున్న ఓ వృద్ధురాలు అదృశ్యమైనట్లు మట్టెవాడలో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నెక్కొండ మండలం హరిశ్చంద్రనాయక్ తండాకు చెందిన జాటోతు సాజ్జి(66) ఈ నెల 8న తన సోదరి హచ్చితో వచ్చి అడ్మిట్ అయింది. సదరు వృద్ధురాలు ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఆచూకీ తెలిసిన వారు 8712685005, 8712687117 నంబర్లకు సమాచారం అందించాలని సీఐ తుమ్మ గోపి కోరారు.

కారు డ్రైవర్‌పై కేసు నమోదు

సుబేదారి, ఫిబ్రవరి 12 : మహిళా ఉద్యోగి నుంచి రూ.8లక్షలు అప్పుగా తీసుకొని ఓ కారు డ్రైవర్ మోసానికి పాల్పడ్డాడు. హనుమకొండ రెడ్డి కాలనీకి చెందిన బూజుగుండ్ల శివరాజు, ఇదే కాలనీకి చెందిన మహిళా ఉద్యోగి వద్ద డ్రైవర్‌గా పని చేసి, అప్పుగా రూ.8లక్షలు, అవసరం కోసం కారు తీసుకున్నాడు. తిరిగి డబ్బులు, కారు ఇవ్వకపోవడంతో బాధిత ఉద్యోగి సోమవారం ఫిర్యాదు చేయడంతో శివరాజుపై కేసు నమోదు చేసినట్లు హనుమకొండ పోలీసులు తెలిపారు.

నిబంధనలు పాటించాలి

వరంగల్, ఫిబ్రవరి 12 : రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని డిప్యూటీ కమిషనర్ పురుషోత్తం అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలను సోమవారం రవాణా కార్యాలయంలో నిర్వహించారు. ఆటో యూనియన్ ప్రతినిధులు, డ్రైవర్లు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ స్రవంతి పాల్గొన్నారు.

'భవ్య మృతిపై జ్యుడీషియల్ విచారణ చేపట్టాలి'

ఖానాపురం, ఫిబ్రవరి 12: బుధరావుపేటకు చెందిన కోడి భవ్య మృతిపై జ్యుడీషియల్ విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు సాయిని నరేందర్, వనితక్క, భారతక్క డిమాండ్ చేశారు. గ్రామంలో సోమవారం భవ్య విగ్రహాన్ని ఆవిష్కరించి, సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవ్య, వైష్ణవిలది హత్యలేనని ఆరోపించారు. అందుకు బాధ్యులైన హాస్టల్ వార్డెన్ శైలజారెడ్డి, డ్రైవర్ ఆంజనేయులు, వంట మనిషి సుజాత, పీఈటీ ప్రతిభను శిక్షించాలని కోరారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియాతోపాటు ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అరుణ, సిద్దిరాజ్, జనగాం కుమారస్వామి, మాజీ సర్పంచ్ ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీ సుబాన్‌బీ మౌలానా పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా ఉండాలి

గ్రేటర్ ఇన్‌చార్జి కమిషనర్ రాధికా గుప్తా

పారిశుధ్య నిర్వహణను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ రాధికా గుప్తా

వరంగల్, ఫిబ్రవరి 12 : గ్రేటర్‌లో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా ఉండాలని ఇన్‌చార్జి కమిషనర్ రాధికా గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ చౌరస్తా, రైల్వేస్టేషన్, పాత బీట్‌బజార్, బట్టల బజార్ ప్రాంతాల్లో ఆమె పర్యటించారు. బీట్ బజార్‌లో అపరిశుభ్ర వాతావరణంలో ఉల్లిగడ్డలు విక్రయిస్తున్న వ్యాపారులకు జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డ్రైనేజీలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలన్నారు. అబ్బనికుంట ప్రాంతంలో తాగునీటి సరఫరాను తనిఖీ చేశారు. అనంతరం నయీంనగర్ ప్రాంతంలో పర్యటించిన కమిషనర్ ఆస్తి పన్నుల వసూళ్ల తీరును పరిశీలించారు. కార్యక్రమంలో సీఎంహెచ్‌వో రాజేశ్, ఈఈ శ్రీనివాస్, డీఈలు సారంగం, రవికిరణ్, శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య, ఏఈలు సతీశ్, హబీబ్, సౌజన్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సంపత్ రెడ్డి, కుమారస్వామి పాల్గొన్నారు.

పన్నుల వసూళ్ల లక్ష్యాలను సాధించాలి

పన్నుల వసూళ్ల లక్ష్యాలను సాధించాలని ఇన్‌చార్జి కమిషనర్ ఆదేశించారు. కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో పన్నుల వసూళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పన్నులు చెల్లించని వారికి రెడ్ నోటీసులు జారీ చేయాలని బిల్ కలెక్టర్లకు ఆదేశించారు. పన్నుల వసూళ్ల లక్ష్యం రూ.102.55 కోట్లు కాగా, ఇప్పటి వరకు రూ. 51.68 కోట్ల వసూళ్లు సాధించామన్నారు. అదనపు కమిషనర్లు అనీసుర్ రషీద్, రవీందర్ యాదవ్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఆర్వోలు సుదర్శన్, శ్రీనివాస్, షహజాదీ బేగం, యూసుఫొద్దీన్ పాల్గొన్నారు.

స్వీప్ పోటీల్లో విజేతలకు అభినందనలు

సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్(ఎస్‌వీఈఈపీ)-2023లో భాగంగా విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. నాటక ప్రదర్శనలో గడ్డం జస్వంత్ టీమ్‌కు ప్రథమ బహుమతి, పోలు శివనందిని టీమ్‌కు ద్వితీయ, చెరుకు సుప్రియ టీమ్‌కు మూడో బహుమతి లభించింది. పాటలు, పద్యాల పోటీల్లో పల్లా సాహిత్య విజేతగా నిలువగా, పరికి ప్రిన్స్‌కు ద్వితీయ, సాయిప్రియ తృతీయ స్థానంలో నిలిచింది. విజేతలను బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ రాధికా గుప్తా అభినందించి, నగదు బహుమతి అందజేశారు. స్వీప్ నోడల్ అధికారి హరిప్రసాద్, డీఈవో అబ్దుల్ హై, జిల్లా కోఆర్డినేటర్ బోయినపల్లి రాధ, పోటీల సమన్వయకర్త అలిగిరెడ్డి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్‌లో కోట విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న టీచర్లు

ఖిలావరంగల్, ఫిబ్రవరి 12: రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ జూనియర్ చాంపియన్‌షిప్‌లో ఖిలా వరంగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు ద్వితీయ స్థానంలో నిలిచినట్లు హెచ్ఎం కట్రాజు వెంకటయ్య తెలిపారు. ధర్మసాగర్‌లో జరిగిన పోటీల్లో యశ్వంత్, ముజఫర్ ప్రతిభ కనబరిచి టీం గెలుపునకు కృషి చేసినట్లు తెలిపారు. విద్యార్థులను పీఈటీ సృజన, ఉపాధ్యాయులు అభినందించారు.

'సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి'

నర్సంపేటరూరల్, ఫిబ్రవరి 12 : దేశవ్యాప్తంగా ఈ నెల 16న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఏఐఎఫ్‌టీయూ(న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు మోడం మల్లేశం పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలో జరిగిన వేర్వేరు సమావేశాల్లో వారు మాట్లాడారు. కార్మికుల ఐక్యత చాటాలన్నారు. సమావేశంలో నాయకులు బొల్లు శ్రీనివాస్, గాదం రవి, గడ్డం శ్రీను, మేరుగు జనార్దన్, చందర్, రాములు, కొమురయ్య, భద్రు, దయాకర్, శ్యామ్, రాజయ్య పాల్గొన్నారు.

జీవ పరిణామంపై సింపోజియం

కాశీబుగ్గ, ఫిబ్రవరి 12: వరంగల్ పైడిపల్లిలోని వ్యవసాయ కళాశాలలో డార్విన్ జయంతి సందర్భంగా సోమవారం జీవ పరిణామంపై సింపోజియం నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎంసీ ప్రొఫెసర్ విజయ్‌కుమార్, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రామిరెడ్డి, వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ విద్యాధర్, డాక్టర్ ప్రశాంత్ హాజరై విద్యార్థులకు జీవ పరిణామంపై వివరించారు. డీన్ డాక్టర్ ఎం బలరాం, ఏడీఆర్ డాక్టర్ ఉమారెడ్డి, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ శ్రీజన్, డాక్టర్ జే భార్గవి పాల్గొన్నారు.

నేడు నగరానికి కేంద్ర మంత్రి

వరంగల్, ఫిబ్రవరి 12 : వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పర్యటించనున్నారు. హనుమకొండ విష్ణుప్రియ గార్డెన్ ఎదురుగా బీజేపీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయం ప్రారంభించనున్నారు. అనంతరం వేయి స్తంభాల దేవాలయ కల్యాణ మండపం, ఖిలా వరంగల్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించనున్నారు.

వేసవి ప్రణాళికలు అమలు చేయాలి

మేయర్ గుండు సుధారాణి

వరంగల్, ఫిబ్రవరి 12 : వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ ప్రణాళికలను సమర్థంగా అమలు చేయాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం కార్పొరేషన్‌లో ఆమె ఇంజినీర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 15 ఫైనాన్స్ కింద చేపట్టిన నీటి సరఫరా సంబంధిత అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. లీకేజీలను గుర్తించి ప్రణాళికాబద్ధంగా అరికట్టాలన్నారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈఈలు శ్రీనివాసరావు, రాజయ్య, బీఎల్ శ్రీనివాసరావు, సంజయ్‌కుమార్, డీఈలు రవికుమార్, రవికిరణ్, సంతోష్‌బాబు, సారంగం పాల్గొన్నారు.

వైభవంగా మార్కండేయ జయంతి

పోచమ్మమైదాన్: కొత్తవాడలో పూజలు చేస్తున్న మేయర్ సుధారాణి

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్, ఫిబ్రవరి 12: మార్కండేయ జయంతిని వరంగల్, హనుమకొండ జిల్లాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. 23వ డివిజన్ కొత్తవాడలోని శ్రీభక్త మార్కండేయ స్వామి ఆలయంలో మేయర్ గుండు సుధారాణి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్, ఆలయ కమిటీ అధ్యక్షుడు బొల్లు సారంగపాణి, చేనేత జేఏసీ నాయకులు కటకం విజయ్‌కుమార్, కూరపాటి సంపత్, రుద్ర వీరభద్రయ్య, ఆడెపు చిన్న సాంబయ్య పాల్గొన్నారు. 21వ డివిజన్ ఎల్బీనగర్‌లో, 12వ డివిజన్ మార్కండేయ కాలనీలో, కాశీబుగ్గలో, శివనగర్‌లో, మడికొండలో, భట్టుపల్లిలో, హసన్‌పర్తిలో, భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో, ఆత్మకూరులో, నడికూడ మండలం రాయపర్తిలో, సంగెం మండలం గవిచర్ల గ్రామంలో మార్కండేయ జయంతి నిర్వహించారు. 4వ డివిజన్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.

ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం

కరీమాబాద్, ఫిబ్రవరి 12 : అండర్ రైల్వేగేట్‌లోని కరీమాబాద్, రంగశాయిపేట ప్రాంతాల్లో బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవాలు సోమవారం కనులపండువగా సాగాయి. స్థానికులు కుటుంబ సమేతంగా తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. సాయంత్రం వరకూ పూజలు, వేద మంత్రోచ్ఛారణలతో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 12: హనుమకొండ స్నేహనగర్‌లోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాలు మూడు రోజులపాటు జరుగనున్న ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

గట్టు మల్లన్న హుండీ ఆదాయం లెక్కింపు

వేలేరు, ఫిబ్రవరి 12 : మండలంలోని మల్లికుదుర్ల గట్టు మల్లికార్జున స్వామి హుండీ ఆదాయాన్ని అధికారులు సోమవారం లెక్కించారు. ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వరరావు, దేవాదాయ శాఖ వరంగల్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో హుండీ ఆదాయం లెక్కించగా రూ.1,52,530లు సమకూరినట్లు ఈవో తెలిపారు. ఐదు నెలలకు సంబంధించిన హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అర్చకుడు వినయ్‌శర్మ పాల్గొన్నారు.

ధరణీప్రియకు ప్రశంసాపత్రం, షీల్డ్ అందజేస్తున్న డీఈవో వాసంతి

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు

గిర్మాజీపేట, ఫిబ్రవరి 12: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా విద్యాశాఖ, టీఎస్ కాస్ట్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా సైన్స్ సెంటర్‌లో నిర్వహించిన ఉపన్యాసం, గానం, కవిత్వం, పెయింటింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన పలువురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశామని డీఈవో వాసంతి వెల్లడించారు. జిల్లాస్థాయిలో కవిత్వంలో మర్రి ధరణీప్రియ, కే శ్రీజ, ఫర్హీన్ లిబా, పెయింటింగ్‌లో వీ శ్రీనాయని జీ రిషిత, నితిక్, గాన పోటీల్లో సౌమ్యశ్రీ, ఎం రక్షిత, ఎస్ చందన, ఉపన్యాసంలో సమ్రీన్, స్పందన, రీమాతబస్సుమ్ ప్రతిభ కనబర్చగా, వారికి డీఈవో, డీఎస్‌వో కట్ల శ్రీనివాస్ ప్రశంసాపత్రాలతో పాటు జ్ఞాపికలు అందజేశారు. అలాగే, గత నెలలో ఆన్‌లైన్ పద్ధతిలో నిర్వహించిన జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్, ఇన్‌స్పైర్ ఎగ్జిబిషన్ విజేతలు, గైడ్ టీచర్లకు డీఈవో వాసంతి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రాంతీయ సైన్స్ సెంటర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ రాకేశ్, జిల్లా ఫిజిక్స్, బయాలజీ ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

పతకాలు, ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

కరాటే పోటీల్లో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

నల్లబెల్లి/నర్సంపేటరూరల్, ఫిబ్రవరి 12: కరాటే పోటీల్లో కేజీబీవీ విద్యార్థినులు అత్యంత ప్రతిభ కనబర్చారు. నర్సంపేటలో షోటోకాన్ జపాన్ కరాటే ఇండియా హోన్‌బూ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పోటీల్లో కస్తూర్బా విద్యార్థినులు 88 మంది పాల్గొన్నారు. ఇందులో 32 మంది గోల్డ్ మెడల్, 28 మంది సిల్వర్, మరో 28 మంది బ్రౌన్ మెడల్స్ సాధించారు. వీరిని ప్రత్యేక అధికారి సునీత ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సోమవారం అభినందించారు. కార్యక్రమంలో పీఈటీ సుజాత, కరాటే మాస్టర్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు. జాతీయస్థాయి కరాటే పోటీల్లో దుగ్గొండి మండలం గిర్నిబావికి చెందిన ఎంజేపీటీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అలాగే, ఏటూరునాగారంలో నిర్వహించిన స్థాయి కరాటే పోటీల్లో నర్సంపేటలోని మదర్స్ ల్యాండ్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు బంగారు పతకాలు సాధించినట్లు స్కూల్ చైర్మన్ రమేశ్ తెలిపారు.

బోడగుట్ట పాఠశాలకు టీవీ వితరణ

కాజీపేట, ఫిబ్రవరి 12 : బోడగుట్ట ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలకు సోమవారం దాతలు టీవీని బహూకరించారు. అదే పాఠశాలలో బ్రెయిన్ ట్యూమర్ వ్యాధితో బాధపడుతున్న ఐదో తరగతి విద్యార్థి అభిరామ్ కుటుంబ సభ్యులకు వైద్య ఖర్చుల కోసం రూ.30వేలు అందజేశారు. హెచ్ఎం రఘోత్తంరెడ్డి, మండల నోడల్ అధికారి మనోజ్‌కుమార్, కాంప్లెక్స్ నోడల్ అధికారి సంధ్యారాణి, పీఆర్‌టీయూ మండలాధ్యక్షుడు మాలకొండ రెడ్డి, బింగి సునీత, స్వప్నిక పాల్గొన్నారు.

నార్లాపూర్‌లో పిచ్చి కుక్క దాడి

నడికూడ, ఫిబ్రవరి 12 : మండలంలోని నార్లాపూర్‌లో వీధి కుక్క స్వైర విహారం చేసి, సోమవారం సుమారు ఐదుగురిపై దాడి చేసింది. గాయపడిన వారిని వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా ఒక చిన్నారి తీవ్రంగా గాయపడినట్లు తెలిసింది. పిచ్చి కుక్క అకస్మాత్తుగా గ్రామంలో దాడికి దిగడంతో గ్రామస్తులు భయాందోళన చెందారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOANS

★వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార, ప్రాపర్టీ కొరకు అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పించబడును. Cibil అవసరం లేదు. NPA కూడా దరఖాస్తు, హన్మకొండ. సెల్: 8790379618.
NTW-5689

వ్యవసాయ భూమి అమ్మబడును

★12ఎ|| తరి పొలము, 10ఎ|| రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం||, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323212

PLOT FOR SALE

★1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323213

CHANGE OF NAME

★I, **MALYALA RAJESHWARA RAO** (New Name), Previously called **MALYALA RAJESHWAR** (Old Name), and residing at H.No. 1-12, Issipet Village, Mogullapalle Mandal, Jayashankar Bhupalpally District, T.S. and solemnly declare.
NTW-000

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565